వారంలోగా సర్వే పూర్తి చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, జూన్ 6 : మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటి నల్లా కనెక్షన్ సర్వేను మిషన్ భగీరథ యాప్ ద్వారా వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని కలెక్టరేట్‌లో అధి కారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఎన్ని నివాసాలకు నల్లా కనెక్షన్లు ఉన్నాయి, ఇంకా ఇవ్వాలా, కొత్తగా ఇల్లు నిర్మించు కున్న వారు తదితర వివరాలతో సర్వే చేప ట్టాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఇం టి యజ మాని, కుటుంబ సభ్యులతోపాటు ఆధార్ నెంబర్, కులం, మహిళా, పురుషు ల వివ రాలు, అలాగే మిషన్ భగీరథకు సం బం ధించిన ఫొటోలను యాప్‌లో పొందుప ర్చాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల తో సమన్వయం చేసుకొని ఇంటింటి సర్వే వారంలోగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూ పొందించాలన్నారు. ఈ సర్వేకు నలుగురు మాస్టర్ ట్రైనర్లు, మిషన్ భగీరథ ఇంజినీర్లు కూడా సర్వే సమయంలో అందుబాటులో ఉండాలని తెలిపారు. సమావేశంలో అద నపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్, మిషన్ భగీ రథ ఈఈ రంగారావు, ఇన్‌చార్జి డీపీవో సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, జూన్ 6 : నారాయణ పేట, కోస్గి కోర్టుల్లో శనివారం నిర్వహిం చనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వి నియోగం చేసుకోవాలని ఎస్పీ యోగేశ్‌గౌ తమ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. రాజీపడదగిన కేసుల్లో ఉన్నవారు, చిన్న చిన్న తగాదాలతో జీవితాలు నాశనం చేసు కోరాదని, ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉండాలన్నారు. యాక్సిడెంట్ కేసులు, గొడవ, చీటింగ్, వివాహ బంధానికి సంబంధించి, దొంగత నాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చ న్నారు.

రాజీపడదగిన కేసుల్లో ఫిర్యాదుదారు డు, నేరస్తులు తమ ఆధార్‌కార్డుతో కోర్టుకు హాజరు కావాలని సూచించారు.

ఎరువులు, విత్తనాల కొరత రానీయొద్దు

● జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్

ఊట్కూర్‌లో విత్తనాల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న అధికారి జాన్‌సుధాకర్

ఊట్కూర్, జూన్ 6 : రైతులకు ఎరువు లు, విత్తనాల కొరత లేకుండా వానకాలం పంటలకు సరిపడా అందుబాటులో ఉం చామని, కృతిమ కొరత సృష్టించాలని చూ స్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్ అన్నారు. గురువా రం మండల కేంద్రంలోని సీడ్స్, ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశా రు. ఎరువులు, విత్తన స్టాక్ వివరాలను బో ర్డులో ప్రదర్శించాలని సంబంధిత డీలర్లను ఆదేశించారు. జిల్లాలో లక్షా 85వేల ఎక రాల్లో పత్తి పంట సాగయ్యే అవకాశముం దని, అందుకు గానూ 4లక్షల 21వేల పత్తి ప్యాకెట్లను డీలర్లకు సరఫరా చేసినట్లు తెలి పారు. అలాగే రైతులకు 1,500 మెట్రి క్ టన్నుల యూరియా అవసరాన్ని గుర్తిం చి 1,871 మెట్రిక్ టన్నులను అందుబా టులో ఉంచామన్నారు. కాంప్లెక్స్ 2,800 మెట్రిక్ టన్నులు అవసరం కాగా, 3,600 మెట్రిక్ టన్నులు పంపిణీకి సిద్ధంగా ఉంచా మని చెప్పారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. వ్యవసాయ, పోలీస్ శాఖలు స మ్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుం డా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడిం చారు. కార్యక్రమంలో మండల వ్యవసా యాధికారి గణేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 6 : మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని షెడ్యూ ల్డ్ కులాలు (ఎస్సీ) న్యాయశాస్త్రం పట్టభ ద్రుల నుంచి 2024-25 ఆర్థిక విద్యా సం వత్సరంలో న్యాయ పరిపాలనలో శిక్షణ పొందేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూ ల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పాండు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ప్రతి నెలా రూ.3వేల చొప్పు న మూడు సంవత్సరాల పాటు ఉపకార వే తనం, పుస్తకాలు, ఫర్నీచర్ కొనుగోలుకు మొదటి ఏడాది రూ.50వేలు చెల్లించను నట్లు వెల్లడించారు. అభ్యర్థులకు బార్ కౌ న్సిల్ రిజిస్ట్రేషన్ ఫీజ్ చెల్లిస్తామన్నారు. ఉ మ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8సీట్లు కేటాయించడం జరిగిందని, దరఖాస్తుదారు ల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2ల క్షలలోపు ఉండాలన్నారు. అర్హత గల అభ్య ర్థులు ఈనెల 7వ తేదీ నుంచి జూలై 6వ తేదిలోగా(EPASS-HTTPS//TELANGANAEPASS.CGG.GOV.IN//) వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూ చించారు. ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ర్యాంకర్‌కు సన్మానం

ర్యాంకర్‌ను సన్మానిస్తున్న ఇంటర్ విద్యాధికారి శ్రీధర్

జడ్చర్ల టౌన్, జూన్ 6 : స్థానిక ప్రభుత్వ కోఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలకు చెంది న ముడావత్ శంకర్ నీట్ ఫలితాల్లో 720 మార్కులకు 560 మార్కులతో రాష్ట్ర క్యాట గిరిలో 1198 ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా గురువారం జిల్లా ఇంటర్ వి ద్యాధికారి శ్రీధర్ సన్మానించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, అధ్యా పకులు మోజస్, రఘురాం, రామకృష్ణగౌ డ్, రాజు, సురేందర్‌గౌడ్, నాగరాజు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, ANAM MADHUSUDHAN, Pvt. Employee, R/o. 4-31, Vittipally, Nagarkurnool-509 412, TS. Hence Changed My Name as ERRAM MADHUSUDHAN RAO (All purpose).
NT-327845

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

బడీడు పిల్లలను బడిలో చేర్పిద్దాం

● ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభం ● మక్తల్‌లో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీహరి ● జిల్లా వ్యాప్తంగా పాల్గొన్న అధికారులు, ఉపాధ్యాయులు

ఇప్పటూర్‌లో బడిబాట ప్రతిజ్ఞ చేయిస్తున్న మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్

విద్యార్థులకు అడ్మిషన్ ఫారాలు అందజేస్తున్న నారాయణపేట డీఈవో అబ్దుల్‌ఘని

నవాబ్‌పేట, జూన్ 6 : మహబూబ్‌నగర్, నారాయణ పేట జిల్లాల్లో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. బడిబయటి పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు చర్య లు తీసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మండలంలోని ఇప్పటూర్‌లో గురువారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారం భించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచిం చారు. ఈనెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం సం దర్భంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, దు స్తులు అంద జేయాలని తెలిపారు. అ నంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ప్రత్యేకాధికారి బాలు యాదవ్, నోడల్ అధికారి నాగ్యానాయక్, హెచ్‌ఎంలు రామ కృష్ణ, నర్సింహులు, కార్యదర్శి కల్పన, మాజీ ఉపసర్పంచ్ రవికిరణ్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ మండలంలో..

పాలమూరు, జూన్ 6 : మహబూబ్‌నగర్ మండలం ఫత్తేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట ర్యాలీని డీఈవో రవీందర్ గురువారం ప్రారంభించారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేట రూరల్, జూన్ 6 : మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ప్రారంభమైంది. లాల్ మసీదు పాఠశా లలో బడిబాట కరపత్రాలను డీఈవో అబ్దుల్‌ఘని ఆవిష్క రించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉంటా యని, ప్రతి విద్యార్థికి ఏడాదికి రెండు జతల దుస్తులు అంది చడంతోపాటు మధ్యా హ్న భోజన వసతి కల్పించడం జరు గుతుందన్నారు. అలాగే మండలంలోని జాజాపూర్, తిర్మ లాపూర్, అమ్మిరెడ్డిపల్లి, లక్ష్మీపూర్,బసిరెడ్డిపల్లిలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌వో నాగా ర్జునరెడ్డి, సీఎంవో రాజేంద్రకుమార్, డీఎస్‌వో భానుప్రకాశ్, హెచ్‌ఎంలు జహీర్, కనకప్ప, జనార్దన్, కిశోర్‌కుమా న్, జనార్దన్‌రెడ్డి, శేర్‌కృష్ణారెడ్డి, ఉర్దూ ఫోరం అధ్యక్షుడు అమీ రుద్దీన్, కార్యదర్శి గఫార్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో ఉత్తమ విద్య: ఎమ్మెల్యే

మక్తల్, జూన్ 6: బడిఈడు పిల్లలను బడిలో చేర్పించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని మక్తల్ ఎమ్మె ల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబా ట కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రా రంభిం చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతోపాటు పుస్తకాలు, యూని ఫాంలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు వెల్లడించారు. పాఠశాలల్లో ఇబ్బందులు లేకుండా అన్ని వస తులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య, ఎంఎన్‌వో అనిల్‌గౌడ్, ఉపాధ్యాయులు అరు ణ, జాకీర్ హుస్సేన్, సు ధీర్‌హెడ్డే, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటే శ్వర్లు, బాల ప్ప, వెంకట్రాములు, సృజన, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరులో..

ఊట్కూర్, జూన్ 6 : మెరుగైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని నిడుగుర్తి యూపీ ఎస్ హెచ్‌ఎం లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం బడిబాట కార్యక్రమం లో భాగంగా మహిళా సంఘం సభ్యులు, అం గన్‌వాడీ టీచర్లతో సమావేశమయ్యారు. బడిబాటను విజ యవంతం చేయాలన్నారు. సమావేశంలో అంగన్‌వాడీ టీచ ర్ జ్యోతి, ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజా త, స లాం, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, జూన్ 6: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని గోపన్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ హక్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు అన్నిగ్రామాల్లో ప్ర భుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించా రు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని వి ద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఐదేం డ్లు నిండిన పిల్ల లను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరా రు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, జూన్ 6: మండల వ్యాప్తంగా గురువారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని తాటిపర్తి జెడ్పీ ఉన్న త పాఠశాలలో క్లస్టర్ హెడ్మాస్టర్ సంగీత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్త కాలు ఇస్తారని, ఫీజు లేకుండానే చదువుకో వచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పుల్లయ్య, సీఆర్‌పీ ఇక్రాం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

మరికల్, జూన్ 6 : ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామ ని, సర్కారు బడుల్లో చేర్పించాలని ఉపాధ్యా యు లు కోరారు. గురువారం మండలం లోని ఆయాగ్రామాల్లో బడిబాటలో భాగం గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల టౌన్, జూన్ 6 : మండలంలోని పెద్ద ఆదిరాలలో గురువారం జయశంకర్ బ డిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీ హైస్కూల్‌తోపాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం మల్ల య్య మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే విద్యార్థులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఫీజులు లే కుండా నాణ్యమైన చదువుతోపాటు మధ్యా హ్న భోజన వసతి, పుస్తకా లు, యూనిఫాం లభిస్తోందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు వెంకటయ్య, నర్సింగ్‌రావు, తాహే ర్, కృష్ణనాయక్, సరస్వతి, నాగేంద్రం, రవి పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, జూన్ 6 : బడిఈడు పిల్లలను బడిలో చేర్పిం చాలని మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఉ పాధ్యాయులు నా రాయణ, సరస్వతి అన్నారు. గురువారం బా లానగర్‌లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

దేవరకద్ర : గోపన్‌పల్లిలో బడిబాటలో ఉపాధ్యాయులు

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మండల కేంద్రం లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శంకర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, జూన్ 6: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో ఉ పాధ్యాయులు గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహిం చారు. ఖాన్‌దొడ్డి పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు.

భూత్పూర్: తాటిపర్తి బడిబాటలో ఉపాధ్యాయులు

మరికల్: కన్మనూర్‌లో బడిబాటలో ఉపాధ్యాయులు

కృష్ణ : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఊట్కూరులో కరపత్రం ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

జనసభ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాదిగ జేఏసీ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 6 : జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో మాదిగ జేఏసీ అధ్యక్షుడు బొర్ర సురేశ్ ఆధ్వర్యంలో గురు వారం మాదిగ జనసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం దళితులకు 12శాతం, రా ష్ట్రంలోని ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఈనెల 9వ తేదీన జడ్చర్లలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమా వేశానికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి హాజరవుతారన్నా రు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ వ ర్కింగ్ ప్రెసిడెంట్ యాదయ్య, దిలీప్‌కుమార్, అరుణ్‌కుమార్‌సుమాన్, విజయ్‌కుమార్, విద్యాసాగర్, గోపాల్, చంద్రశేఖర్, అజయ్ ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఊట్కూర్, జూన్ 6 : మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతిని సాధించాలని ఎస్‌బీఐ సీఎఫ్‌ఎల్ కౌన్సిలర్ చాంద్ సుల్తానా అన్నారు. గురువారం స్థానిక మండల మహిళా సమైఖ్య భవనంలో మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిం చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏపీవై, పీఎం జేజేబీవై, జేజేఎ స్‌బీఐ, సుకన్య సమృద్ధి యోజన పొదుపు పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం నిర్మల, సీసీలు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు సిద్ధం

దుస్తులను సిద్ధం చేస్తున్న వీవోఏలు

మక్తల్, జూన్ 6 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులు సిద్ధమయ్యాయని మక్తల్ మహిళా సమాఖ్య ఏపీఎం వనజ గురువారం ప్రకటన లో పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభు త్వ పాఠశాలల్లో 4,744 మంది విద్యార్థులకు అందించేందుకు ఏకరూప దుస్తులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

సాగుకు సన్నద్ధం

నవాబ్‌పేట, జూన్ 6 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం సుమారుగా 2గంటల పాటు భారీ వర్షం కురవడంతో అన్న దాతలు హర్షం వ్యక్తం చేస్తూ పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. గతేడాది సరైన వర్షాలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు ఈ ఏడాది సకాలంలో కురువడంతో ఊరట లభిం చింది. వర్షానికి వాగులు, వంకల్లో వరద పారింది. తీగల్‌పల్లికి చెందిన నెత్తికొప్పుల ఇందిరమ్మకు చెందిన గేదె పిడుగుపాటుకు గురై మృతిచెందింది.

ఉమామహేశ్వర ఆలయంలో పూజలు

మక్తల్, జూన్ 6 : పట్టణంలోని ఆజాద్‌నగర్‌లో వెలిసిన ఉమా మహేశ్వర ఆలయంలో ఆదివారం అమావాస్య పూజలు నిర్వ హించారు. స్వామివారికి తెల్లవారుజామున 4:30 గంటలకు మ హన్యాసపూర్వక అభిషేకం చేశారు. అనంతరం డాక్టర్ చింతకుం ట లక్ష్మీనారాయణ అన్నదానం కార్యక్రమం చేపట్టారు. కార్యక్ర మంలో ఆలయ అర్చకులు సిద్ధిరామయ్యస్వామి, ఆలయ కమిటీ సభ్యులు బి.ఆంజనేయులు సూర్య, చిన్నకృష్ణయ్య, అనంతకు మార్, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, అంజయ్య, నాని, ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి, అభిలాష్, వంశీ, పాపిరెడ్డి, శివరాం పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

నారాయణపేట, జూన్ 6 : అమావాస్యను పురస్కరించుకొని పట్టణంలోని యాద్గీర్ రోడ్డులో ఉన్న అయ్యప్ప ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అంతకుముందు స్వామివారి మూలవిరాట్‌కు అర్చకులు కేదార్‌నాథ్ మంత్రోచ్ఛరణలతో చందన, కుంకుమ, భస్మ, పంచా మృతాభిషేకం, పుష్పాభిషేకం, నైవేద్యం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శనైశ్చరస్వామి జయంతి

నారాయణపేట టౌన్, జూన్ 6 : పట్టణంలోని బారంబావి వద్ద ఉన్న శనైశ్చరస్వామి ఆలయంలో స్వామి వారి జయంతి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు పుష్పాలంకరణ, తైలాభిషేకం, నల్లటి వస్త్రాల సమ ర్పణ, నైవేద్యం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శిం చుకున్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

ధన్వాడ, జూన్ 6: మండల కేంద్రంలోని కుమ్మరిగేరిలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి కిష్టాపూర్ వర లక్ష్మి ఇల్లు కూలిపోయింది. ఉన్న ఇల్లు కూలిపోవడంతో ప్ర స్తుతం కవర్లతో గోడలపై కప్పి అందులోనే నివాసముంటు న్నాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు వాపోయారు.

పలకలు, పండ్లు పంపిణీ

మరికల్, జూన్ 6 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్యమోహన్‌రెడ్డి విద్యార్థులకు పలకలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువకులు రామకృష్ణ, రాఘవేం ద్ర, రవికుమార్, రఘుపతిరెడ్డి, ఆంజనేయులు, రాజశేఖ ర్, అంజప్ప, కన్నా, హనీఫ్, వెంకటేశ్, అంగన్‌వాడీ టీచ ర్లు భారతమ్మ, లక్ష్మి, హైమావతి, చంద్రకళ, బాలమ్మ, బా లామణి, సుమిత్ర, శైలజ, పుష్ప పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

ధన్వాడ, జూన్ 6 : మండలంలోని ఎన్మోనిపల్లిలో గు రువారం విద్యు త్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతంతో ఎద్దు మృతిచెందినట్లు బాధిత రైతు మీదింటి హన్మంతు తెలిపారు. మృతిచెందిన కోడె విలువ రూ.50వేలు ఉంటుందన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

ధన్వాడ, జూన్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచి ఇస్తామన్న హామీని నెరవేర్చాలని దివ్యాంగుల సంఘం మండలాధ్యక్షుడు లక్ష్మయ్య, ఉపా ధ్యక్షుడు వెంకట్రాములు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు. దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే అమలు చేయాలన్నారు.

యూనిఫామ్స్ పంపిణీ

యూనిఫాంలు అందజేస్తున్న డీఆర్‌డీవో రాజేశ్వరి

కృష్ణ, జూన్ 6 : మండలంలోని చేగుంట ప్రభుత్వ పాఠ శాల హెచ్‌ఎం నాగభూషణ్‌కు గురువారం డీఆర్‌డీవో రాజే శ్వరి విద్యార్థుల యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు సోమనాథరెడ్డి, శరణప్ప, అమ్మ అదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు శాంతమ్మ, ఏపీఎం బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు

మూల్యాంకనం జాగ్రత్తగా చేయాలి

పాలమూరు, జూన్ 6 : ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యు యేషన్ క్యాంప్‌లో సబ్జెక్టుల వారీగా మూల్యాంకనంలో దోషాలను నియంత్రించాలని క్యాంప్ అధికారి, డీఐఈవో శ్రీధర్‌సుమన్ అన్నారు. గురువారం తెలుగు, ఇంగ్లిష్, సంస్కృతం, సివిక్స్, గణితం, ఫిజిక్స్, ఎకనామిక్స్ ఏడు సబ్జెక్టుల పేపర్ వ్యాల్యుయేషన్ అధికారులతో మాట్లా డారు. ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని సూచించారు. సమాశేంలో చీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్‌రావు, ప్రిన్సిపాళ్లు భగవంతా చారి, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే చర్యలు

దామరగిద్ద, జూన్ 6 : వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు విక్ర యిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో ఉదయ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం దు కాణాల యజమానులతో వారు మాట్లాడారు. ప్లాస్టిక్ కవ ర్లు వాడడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్ష ణకు పాటుపడాలని కోరారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

బందిగ సాయి (ఫైల్)

మహబూబ్‌నగర్, జూన్ 6: ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకున్న ది. స్థానికులు తెలిపిన వివరా ల ప్రకారం.. మూసాపేట మం డలం సంకలమద్దికి చెందిన బందిగ సాయి(24) గతంలో హైదరాబాద్‌లో మెకానిక్ పనిచేసేవాడు. రెండేండ్ల కిందటే అతనికి వివాహమైంది. పెండ్లి తర్వాత మహబూబ్‌నగర్ లోని బండమీదిపల్లిలో అద్దె ఇంట్లో ఉంటూ ఓ బట్టల దుకాణంలో భార్యాభర్తలు ఇద్దరూ పనిచేస్తున్నారు. బుధ వారం ఉదయం భార్యను వారి తల్లిదండ్రుల వద్దకు హైద రాబాద్‌కు పంపాడు. గురువారం ఉదయం భార్య ఎన్ని సార్లు ఫోన్ వేసినా తీయకపోవడంతో, అనుమానం వచ్చి బండమీదిపల్లెలో ఉండే సాయి అక్కకు ఫోన్ చేసి విష యం చెప్పింది. దీంతోవారు ఇంటికి వెళ్లి చూసేసరికి ఉరే సుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఈ విషయం తెలిసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీ రవుతున్నారు. సాయి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. విషయం తెలియడంతో మహబూబ్‌నగర్ రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా దవాఖానకు తరలించారు.